# ధర్మమూర్తి

## భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి - గొలగమూడి



సేకరణ : పెసల సుబ్బరామయ్య

మా ఇతర ప్రచురణలు:

| | | |
|---|---|---|
| 1. | వార్తా లాపము | 150 రూ॥ |
| 2. | అవధూత లీల - అరవం | 50 రూ॥ |
| 3. | శ్రీ వెంకయ్య స్వామి - అరవం, చిన్న పుస్తకం | 5 రూ॥ |
| 4. | అవధూత లీల - శ్రీ వెంకయ్య స్వామి వారి చరిత్ర నిత్య పారాయణ గ్రంధము, తెలుగు | 40 రూ॥ |
| 5. | అవధూత లీల - ఇంగ్లీషు | 30 రూ॥ |
| 6. | శ్రీ వెంకయ్య స్వామి - ఇంగ్లీషు, చిన్న పుస్తకం | 5 రూ॥ |
| 7. | శ్రీ ధునీవాలా దాదా చరిత్ర | 15 రూ॥ |
| 8. | అవధూత బోధామృతము - శ్రీ స్వామి వారి బోధలు | 15 రూ॥ |
| 9. | శ్రీ స్వామి సన్నిధి - శ్రీ స్వామివారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 10. | మౌన బోధ | 1 రూ॥ |
| 11. | పిలచిన పలికే దైవం | 1 రూ॥ |
| 12. | ధర్మమూర్తి | 1 రూ॥ |
| 13. | బోధ యజ్ఞాయ నమ: | 1 రూ॥ |
| 14. | దివ్య లీలలు | 1 రూ॥ |
| 15. | శ్రీ వెంకయ్య స్వామి వారి పూజ | 1 రూ॥ |
| 16. | శ్రీ స్వామి కృప | 1 రూ॥ |
| 17. | శ్రీ స్వామి వారి భజన పాటలు | 1 రూ॥ |
| 18. | ఆచార్య భరద్వాజ గారి సత్‌సంగము | ఉచితము |
| 19. | శ్రీ మాష్టారి మంచిమాట - శ్రీ E.భరద్వాజ గారి దివ్యవాణి | ఉచితము |
| 20. | శ్రీ భరద్వాజ గారితో భక్తుల అనుభవాలు | ఉచితము |
| 21. | శ్రీ జ్ఞానేశ్వర్ మహరాజ్ చరిత్ర | ఉచితము |
| 22. | మృత్యువు పై ఘనవిజయము | ఉచితము |
| 23. | మన ధర్మము - కర్తవ్యము | ఉచితము |
| 24. | శ్రీ సుధీంద్ర బాబు గారు | ఉచితము |
| 25. | స్మృతిమాత్ర ప్రసన్నాయ నమ: | ఉచితము |
| 26. | స్మృతిరహిత ప్రసన్నాయ నమ: | ఉచితము |
| 27. | జ్ఞానేశ్వరి భగవద్గీత | 250 రూ॥ |

# ధర్మమూర్తి

ఎదుటివారికి బోధించే ముందు ఆ విషయం చక్కగా ఆచరించి ఆపైన బోధించినట్లయిన ఆ బోధ యొక్క ప్రభావము అద్భుతంగా ఉంటుంది. శ్రీ రామకృష్ణ పరమహంసగారి బెల్లంకథలాగా ఉంటుంది.

**శ్రీ స్వామివారు తన చివరి సందేశంగా మానవాళికి ఐదు విషయాలు బోధించారు.**

**(1) సత్యం తప్పవద్దు (2) ధర్మం తప్పవద్దు**

**(3) సంపన్నత్వం సాధించు (4) సాధారణత్వం సాధించు**

**(5) సద్గురుసేవ చేయండి**

ఈ ఐదు విషయాలు బోధించిన పద్ధతి చాలా విచిత్రంగా ఉండేది. సత్యం, ధర్మ తప్పొద్దు అని రెండు మూడు రోజులు రాత్రింబవళ్ళు నిలువులేకుండా అరుస్తూ తానుచెప్పిన మాటను తనసేవకులు ఎవరో ఒకరు విరామం లేకుండా చెపుతూ వుండాలి. ఆ సేవకుడు ఒక్కసారి చెప్పకుండా ఆపాడంటే "ఏమయ్యా చెప్పవు" అనిఅడిగేవారు. అందువలన వారిసేవకులు మార్చి మార్చి రాత్రింబవళ్ళు వారితోటి అరుస్తుండేవారు. ఇది కాగానే సంపన్నత్వం సాధారణత్వం అని కొన్నాళ్ళ వరకు ఆహారము నిద్రలేకుండా అరిచేవారు. అది కాగానే సద్గురు సేవ చేయండి' అనిఅరిచేవారు. ఇవి మానవాళికి వారి చివరి సందేశమని మనం తలవాలి.

పై సందేశాలను వారెంత గొప్పగా ఆచరించి బోదించారో తెలుసుకొన్నప్పుడు ఆ మహానీయుని సమాదిని తాకేందుకైనా నాకర్హత ఉందా అని అన్పిస్తుంది.



**సత్యం :-**

ఒక రోజు పల్లెంరెడ్డి క్రిష్టారెడ్డి గారు గొలగమూడి నుండి ఇంటికిపోతుంటే నేను కూడా వస్తుండ్లాయ్యా అన్నారు శ్రీ స్వామివారు. "అయ్యో ! శ్రీ స్వామి వారు మన ఇంటికి వస్తే మన ఇంట్లోని ముసలాయన వీరిని చీవాట్లు పెట్టక పోడు. శ్రీ స్వామి వారిని ఇంటికి తీసుకుపోయి చీవాట్లు పెట్టించగమా ? ఎలాగబ్బా అని మనసులో బాధపడే రెడ్డి గారి అవస్థ చూచి "ఎప్పుడైనా వస్తుండ్లాయ్యా" అన్నారు. బ్రతుకు జీవుడా అని రెడ్డి గారు ఇంటికి వెళ్ళిపోయారు. వారి ఇంట్లోని ముసలాయన స్వర్గస్తుడయ్యారు. కర్మంత్రం రోజు ఊర్లో అందరికీ భోజనాలు పెట్టాలని ఏర్పాట్లు చేశారు. అప్పటికి నాలుగు సంవత్సరాల క్రిందట మహా సమాధి చెందిన శ్రీ స్వామి వారు ఆనాడువాళ్ళింటికొచ్చి అందరికంటే ముందుగా భోంచేసి వారి అన్నం కూరలు అక్షయం చేశారు. నాలుగు వందల మందికి వండిన అన్నం కూరలు వెయ్యి మందికి తినగా ఇంకా చెక్కు చెదరకుండా ఉన్నాయంటే ఆ వచ్చిన వ్యక్తి శ్రీ స్వామి వారేనని ఋజువగుతున్నది కదా! అదీ వారి సత్యసంధత. మహా సమాధి అనంతరం కూడా తన మాటను నిలబెట్టుకుంటున్నారు. "పొయ్యేదెక్కడి కయ్యా, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఉండేదే గదా" అన్న వారి మాట ఈనాటికీ అక్షరాల నిలబెట్టు కుంటున్నారు.

శ్రీస్వామి వారు చిన్న వయస్సులో ఉండగా వాళ్ళింటికి ఒక భిక్షగాడు వచ్చారు. శ్రీ స్వామివారి తల్లి గారు "ఇంట్లో గింజలు లేవు పో' ' అని చెప్పింది. అక్కడే ఉన్న శ్రీ స్వామి వారు వెంటనే అన్నారు - " ఒక అరగంట ఆగి వస్తే జొన్నలు పెడతారు తీసుకపో" అన్నారు.

నిజానికి ఇంట్లో అప్పుడు ధాన్యం లేని మాట నిజమే కాని ధాన్యపు పాతర తీసి ధాన్యం ఇంట్లో పోయబోతున్నారు. పాతర మట్టి గడ్డి తీయడం

అయింది. చద్దన్నం తిని జొన్నలు తీసి ఇంట్లో పోస్తారు. ఆ విషయాన్ని శ్రీ స్వామివారు ఆ భిక్షగానితో చెప్పారు. ఇది వారిసత్యసంధతకు ఒక మచ్చు తునక వంటి సన్నివేశము. అంత చిన్న వయస్సులోనే సత్యం పలకడం అంటే వారికంత ప్రీతి. అందుకే వారు భారతదేశంలోనే గాక దేశ దేశాలలో పూజనీయుడైనారు.

**ధర్మం :-**

ధర్మమెలా ఆచరించాలో ప్రతి వారికీ పెద్దలు చెప్పారు. ఇతరులు మనకేది చెయ్యాలని మనం కోరుకుంటామో అది మనం ఇతరులకు చేయడం, ఇతరులు మనకేది చెయ్యకూడదనుకుంటామో అది మనం ఇతరులకు చెయ్యకుండుట ధర్మమని చెప్పబడింది.

కలిచేడులో అది సేద్యం టైం అయినందున బండ్లు దొరకడం చాలా కష్టంగా ఉంది. శ్రీ స్వామివారు తనమకాం మార్చాలని సేవకులను తొందర చేస్తున్నారు. ఎంతో శ్రమ పడి బండి తీసుకు వచ్చారు. బండికి సామానంతా ఎక్కించి శ్రీ స్వామి వారిని కదలమంటే త్రోవ కనబడడం లేదు. పొయ్యేందుకు వీలు లేదు. బండిలోని సామాను దించి బండి వానికి ఆరు రూపాయలు ఇచ్చి పంపమని పదే పదే చెప్ప సాగారు. వారలా ఎందుకు చెపుతున్నారో ఎవ్వరికీ అర్థం కాలేదు. ఇంతలో కడుపు నొప్పితో మెలికలు తిరిగే బిడ్డనెత్తుకొని ఒక గిరిజన స్త్రీ శ్రీ స్వామి వారి దగ్గర కొచ్చింది. తనను తాకేందుకు ఎవ్వరినీ అనుమతించని శ్రీ స్వామి వారు ఆ బిడ్డను కంఠంనుండి పాదాల వరకు సరదీసినట్లు తాకారు. వెంటనే ఆ బిడ్డ స్వస్థత పొంది నడవ సాగాడు.

అయితే బండివానికి ఆరు రూపాయలిచ్చి పంపిన దాకా శ్రీ స్వామి వారు అంగీకరించలేదు. అదెందుకో ఎవ్వరికీ అర్థంకాలేదు. ఆ బండి



వానికిఆ రోజుకు పని పోయింది గనుక ఆ కూలీ శ్రీ స్వామి వారే ఇవ్వాలని వారి ధర్మ నిర్ణయము.

లోకంలో మనమంతా ఈ సన్నివేశంలో ఎలా నడుచుకుంటామో ఎవరికి వారే యోచించుకోవాలి. ప్రయాణానికి బండ్లు చిక్కని ఆ సమయంలో బండి చిక్కిందే చాలని మన కోసం గంపెడాశతో వచ్చే ఆ తల్లిని ఆమె బిడ్డను బాధలో వదిలేసి వెళ్ళి పోతాము. కాని శ్రీ స్వామి వారు తన ప్రయాణాన్నే ఆపుకున్నారు. రెపు బండి దొరుకుతుందా లేదా అన్న ఆలోచనే వారికి లేదు. తనపైన ఆశతో వచ్చేవారిని నిరాశకు గురి చెయ్యకూడదు అన్నదే వారిధర్మ నిర్ణయము.

తన మూలంగా బండి వానికి ఆ రోజు కూలి పోయింది గనుక ఆ కూలి గూడ శ్రీ స్వామి వారే భరించారు. ఈ విధంగా ధర్మాచరణ చేసి తరించమని శ్రీ స్వామివారు మనకు చక్కని బోధ చేస్తున్నారు. అప్పుడే భగవంతుని కృపకు పాత్రులవు తామని బోధిస్తున్నారు.

నిత్యం మనం మన ఆఫీసుల్లో గాని, ఇతర చోట్ల గాని ఈ ధర్మ సూక్ష్మం పాటిస్తే కష్టాలు మన దరి చేరేందుకు వీలు లేదు. పూర్వ జన్మల ప్రకారం కష్టాలు ప్రాప్తించినా శ్రీ స్వామి వారి దయవలన వాటిని సులభంగా తప్పుకో గలుగుతాము. దీన్నే శ్రీ సాయి సబూరి అన్నారు. సబూరి అంటే ఓర్పగదా ! ధర్మం ఆచరించేటందుకు నష్టాన్ని ఓర్చు కోవడమే నిజమైనసబూరి. దీనితో భగవంతుడు సంప్రీతుడైనట్లు మరి ఏ విధంగాను సంప్రీతుడు గాడు.

ఒక స్వామి సేవకుని ప్రవర్తన సరిగా లేదని అతనిని తన సన్నిధినుండి తొలగించమని కొందరు శ్రీ స్వామి వారికి సలహా యిచ్చారు. వెంటనే శ్రీ స్వామి వారన్నారు "అయ్యా ఒకరిని పొమ్మనే దానికంటే మనం

పోవడం మంచిదిగదా !" ఇది ఎంత గొప్ప ధర్మ నిర్ణయమో చూడండి. ఈలాంటి ప్రవర్తన మనకుంటే ఈ లోకంలో ఎందుకూ పనికి రాకుండా పోతామంటారు కొందరు. అది నిజమే కావచ్చునేమో గాని దైవానికి మాత్రం తప్పకుండా సన్నిహితుల మౌతాము.

తన జీవిత కాలమంతటిలోను ఒక్కరినంటే ఒక్కరినైనా విమర్శించిగాని, తక్కువ జేసి మాట్లాడిగాని ఎరుగరు శ్రీ స్వామి వారు. ఇలాంటి ధర్మ మూర్తి గనుకనే నేడు వేలమందిని రక్షించగలుగుచున్నారు.

**సంపన్నత్వం :-**

సంపన్నత్వమంటే దైవ సంపద లక్షణాలని అర్థం. ఈ దైవీ సంపద లక్షణా లన్నీ భగవద్గీతలో చెప్పబడ్డాయి. మొదటి లక్షణం -

**(1) అభయం :-** భయ రహితంగా జీవించడం, తనదంటూ ఏమీ లేవు గనుక ఎవరిని గురించి భయపడనవసరం లేదు. తన ఏకైక రక్షకుడు భగవంతుడే. తన ఆహారం దగ్గర నుండి సర్వానికి వారు భగవంతుని పైననే ఆధారపడి యున్నారు. గనుక ఇక ఎవ్వరికీ భయపడవలసిన పని లేదు.

**(2) సత్వ సంశుద్ధి :-** మొదలు అన్నీ గుణాలు భగవద్గీతలో పదహారవ అధ్యాయంలో చెప్పబడ్డాయి.

**సాధారణత్వం :-** పై లక్షణాలు కలిగియున్నానని గర్వించక సహజ సిద్ధమైన అణకువతో ఉండడం. చనిపోయినవారిని బ్రతికించే స్థితిలో ఉండి కూడా శ్రీ స్వామి వారు భిక్ష చేసేవారు. ఎందుకొచ్చావని అడిగితే అన్నానికి వచ్చానని తనచేతిని నోటికి చూపించే వారు సైగద్వారా. అడవి లోగాని పొలంలో గనుమల మీద గాని నడిచే టప్పుడు ఎవరైనా ఎదురు



పడితే వెంటనే ప్రక్కకు ఒదిగి నిలబడే వారు. శ్రీ స్వామి సంగతి తెలిసిన వారు మీరెందుకు స్వామీ ప్రక్కకు పోవడం, మేమే పోతాము గదా అంటే "మీరు పొండయ్యా" అనే వారే గాని వారికి ధర్మోపదేశములు చెప్పేవారు కాదు. గృహస్థాశ్రమం ఎంతో గొప్పదని చెప్పేవారు వారు. "మీ చెయ్యిపైన మాచెయ్యి క్రింద ఉండేటట్లు అంత ముద్ద మా చేతిలో వేస్తే అదెంత గొప్ప అనుకున్నావయ్యా" అనేవారు. అంతేగాని గృహస్థ పురుగులని గృహస్థులను ఛీదరించుకునేవారుకాదు. గృహస్థులకు పనికిరాని చినిగిపోయినగుడ్డలనే తానుయాచించివాడుకునే వారు. ఇదంతా సాధారణత్వానికి నిదర్శనమే గదా !

**సద్గురు సేవ :-** సద్గురువు సర్వవ్యాపకుడని, సర్వజ్ఞుడని, సర్వ సమర్థుడని అనుక్షణమూ ఏమరుపాటు లేకుండా గుర్తించుకొని జీవించమని తన ఆచరణ ద్వారా బోధించారు. చివరి వరకు గురువు నుండి గ్రహించిన అగ్నిని తన గురు రూపంగా భావించి నిరంతరం తన చెంతనుంచుకున్నారు. తానునడిచే రోజులలో కపిల మోకు ముక్కకు నిప్పంటించి ఎక్కడికిపోయినా కూడా తీసుకు పోయేవారు. చివరి రోజులలో తానెక్కడున్నా అచోట వెంటనే నిప్పు చూడండయ్యా అని అగ్ని హోత్రం వెలిగించేవారు. తన గురువు సర్వజ్ఞులు గనుక ఎల్లవేళలా కఠోరమైన నియమ పాలన చేశారు. పరిస్థితులనుబట్టి తన నియమాన్ని సడలించే ప్రశ్నే లేదు. అట్టి కఠోర నియమ పాలన చేశారుగనుకనే నేడు వారు వేలాది మంది బాధలుపొగొట్ట గలుగుతున్నారు. తన కఠోర నియమ పాలనలతో ప్రాణత్యాగానికైనా సంసిద్ధులే కాని నియమ భంగము కానిచ్చేవారు కాదు. మూడు రోజులు ఆహారము, నీరు లేకున్నా ఓర్చుకున్నారు. గాని తాటాకు రేక లేదని ఆహారం ముట్టలేదు. అలాగే పెద్ద వర్షం వచ్చితాను పూర్తిగా తడిసి పోయి బురద, నీరుపైనబడి చలికి గడ గడ వణికి పోతున్నాసరే గృహస్థుల ఇంట్లోకి పోకూడదన్న నియమభంగం కానివ్వలేదు. ఇదంతా తన గురు

సేవగానే భావించారు. తన గురుని ఆజ్ఞలు క్షుణ్ణంగా పాటించడమే గురుసేవ అని త్రికరణ శుద్ధిగా నమ్మి ఆ విధంగా ఆచరించి జీవించారు. అలాగే మనలను ఆచరించి తరించమని బోధిస్తున్నారు.

వారి ఆజ్ఞలను పాటించలేకుంటే హృదయ పూర్వక ప్రార్థన, ప్రాయశ్చిత్తాలే మార్గమని చెప్పారు. మన ప్రార్ధన,ప్రాయశ్చిత్తాలు నిజమైనవేనని వారు విశ్వసిస్తే మనలను స్వప్నా దేశాలతోను, బెదిరింపులతోను మార్గానికి తేవాలనిచూస్తారు. అదీ కాకుంటే శరీర బాధలు పెట్టైనా మార్గానికి తెచ్చి తీరుతారు. ఇది నా స్వానుభవం.

శ్రీ జె.ఆర్. సుబ్బరాయుడుగారు వెంకటేశ్వరపురం (వయా) మాధవరం- కడప జిల్లా వారు ఇలా తెలియజేస్తున్నారు. జనవరి 2000 సంవత్సరంములో ఒక నాటి వేకు జామున గుండెనొప్పి వచ్చింది. మా గ్రామంలోనిడాక్టరు చూచి వెంటనే కడపకు పంపారు. అక్కడ డాక్టరు గారు రూ.3600 లు తీసుకొని ఒక ఇంజక్షన్ వేసి వెంటనే తిరుపతికి తీసుకు పొమ్మన్నారు. తిరుపతి యం.యస్. ఆసుపత్రిలో చేర్చారు. ఈయనకు గుండె జబ్బు. నమ్మకములేని కేసు అని చెపుతూనే వైద్యం చేశారు. నాకు గుండెలోని వాల్వు చెడి పోయిందని రెండు రోజులు తర్వాత గుండె ఆపరేషన్ చేయాలని చెప్పారు. అంతా సిద్ధమైంది. ఆపరేషన్‌కు ముందు ఒక్కసారి మా ఇంటికి వెళ్ళి చూచి రావాలన్నాను. అలాగే పంపారు. మా గ్రామము దగ్గర శ్రీ వెంకయ్యస్వామి గుడి ఉంటే అక్కడికి వెళ్ళి శ్రీ స్వామివారికి చెప్పుకొని వచ్చాను. ఇక అది మొదలు వేకువ జామున లేచి ఆ మందిరానికి వెళ్ళినమస్కరించుకొని వచ్చేవాడిని.

మొదటి రోజే నాకొక స్వప్నమొచ్చింది. మా వూరి హోటల్ వాళ్ళ పిల్లవాడు ఒక నాగుబాముతో ఆటలాడుతున్నట్లు ఆ పాము తలపై మణులుమెరిసి పోతున్నట్లు ఆ పాముకరుస్తుందేమో నని ఆ పిల్లవాని



తల్లికిచెప్పాను. రెండు రోజుల తర్వాత నా స్వప్నంలో శ్రీస్వామివారే నా గుండె వాల్వు తీసి కొత్త వాల్వు అమర్చినట్లు ఉంది. అదిమొదలు నేను మరలా ఆపరేషన్‌కు పోలేదు. ఇప్పటికి ఒక్క సంవత్సరమైంది. ఇకబ్రతికేదే కష్టమనిచెప్పిన నాకు శ్రీ స్వామి వారు నా స్వప్నాల ద్వారానాకు ఆరోగ్యము కలిగించి కాపాడినారు. నా జీవితములో వారిసహాయము మరచి పోను, నిరంతరము వారి సేవే నా ధ్యేయము.

ఏ. శారద గారు నిజామాబాద్ జిల్లా బోరేగాం గ్రామస్తురాలుతన దివ్యానుభవాలు ఇలా వ్రాస్తుంది. మా నాన్నగారు టి. నరసింహులు గారు ఆధ్యాత్మిక గ్రంధాలు చదువుతూ శ్రీ వెంకయ్యస్వామి గొలగమూడి వారిచరిత్ర చదవి నాకు పరిచయంచేసి శ్రీ స్వామి వారిని పూజించమన్నారు. అలా చేస్తుండేటప్పుడు మూడవ కాన్పు టైం వచ్చింది. ఆసుపత్రి డాక్టరమ్మలు ఆపరేషన్‌చేయవలసి వస్తుంది. కొంచెం జాగ్రత్త అని చెప్పారు. నేను శ్రీ స్వామి వారి చిత్ర పటాన్ని అపరేషన్ లేకుండా చేయమని ప్రార్ధించి విభూతి నీటిలో కలిపి త్రాగేదాన్ని. డాక్టరమ్మలు మూడురోజులలలో కాన్పు అనిచెప్పారు. కానీ ఇంట్లోనే సుఖప్రసవం ఆరోజే అయ్యింది. అది మొదలు శ్రీ స్వామివారిని ఎంతో శ్రద్ధాభక్తులతో పూజించ సాగాను. 2001 సంవత్సరం జనవరి నెలలో నా భర్త వేణుగోపాల్ గారికి డొక్కలో పెద్ద గడ్డ లేచి విపరీతమైన బాధ పెట్ట సాగింది.

ప్రైవేట్ ఆసుపత్రులకు పోతే పదివేలరూపాయలు తెస్తే ఆపరేషన్ చేస్తామన్నారు. మేము అంతమొత్తము ఖర్చు పెట్టలేని పేదవారము. గవర్నమెంట్ ఆసుపత్రికి పోతే ప్రస్తుతం ఆసుపత్రిలో సీటు లేదని ఆ డాక్టర్ నిర్వహించే ప్రైవేట్ నర్సింగ్ హోంలో చేరిస్తే ఆపరేషన్ చేస్తామన్నారు. మా వారితో గూడా ఆర్.టి.సి.లో పనిచేసే వాళ్ళంతా వచ్చి అతను సంపాదిస్తే తింటారే. ఇప్పుడు మంచి ఆసుపత్రికి తీసుకు పోకుండా దిక్కులేని

గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోవడం అధర్మమన్నారు. నేను ఒకటే చెప్పాను. అక్కడకాని ఇక్కడకాని వారికి నయంచేసే వారు శ్రీ స్వామివారేనని. ప్రైవేట్ ఆసుపత్రికి పోయి అప్పులు నెత్తిన వేసుకోవడం వల్ల ప్రయోజనం లేదని గవర్నమెంట్ ఆసుపత్రికే వెళ్ళాము. ఇద్దరు డాక్టర్లు వీలులేదన్నారు. మూడవడాక్టర్ ఆపరేషన్ చేశారు. ఆనాటి ఆపరేషన్లలో మా వారిది చివరి ఆపరేషన్. ఆపరేషన్ చేయించు కున్నవాళ్ళంతా స్పృహ లేకుండా ఉన్నారు. మావారు చక్కగా మాట్లాడుతూ థియేటర్ నుండి బయిటకు వచ్చారు. తెల్లవారి నుండి ఆసుపత్రి అంతా తిరుగుతున్నారు. ఇంటికి వచ్చాక మిద్దెమీద కాపురమున్న స్నేహితుని దగ్గరకు వెళ్ళారు. ఏమీ కాలేదు. పథ్యము, కావున చాలా జాగ్రత్తగా వుండాలన్నారు. చీము పదార్థములను తిన కూడదన్నారు. నెల తిరకుండానే కృతజ్ఞతాభావంతో మూడు వేలుఖర్చు పెట్టి గొలగమూడికి వచ్చాము. గొలగమూడిలో పథ్యం లేకుండా అన్నం తిన్నాగానీ ఏమీ బాధలేదు. అంతా స్వామిదయ. వారి ఋణం తీర్చుకోలేము.

నెల్లూరు జిల్లా విడంపల్లి గ్రామస్తులు మా స్నేహితుని భార్యఇలా వివరిస్తుంది. నేను ఏడెనిమిది నెలలుగా బ్లీడింగ్‌తో చాలా బాధపడుతూ నెల్లూరు సుబ్బలక్ష్మమ్మ డాక్టర్ దగ్గర ఉన్నాను. ఆమె పెద్ద ఆపరేషన్ చేయాలని చెప్పింది. ఆపరేషన్ అంటే నాకుచాలాభయము. అప్పుడు మా గ్రామస్తురాలు ఒకామె గొలగమూడికి పోతే ఎలాంటి జబ్బులైనా పోతున్నాయట, అక్కడికి పొమ్మని సలహాఇచ్చింది. ఆరోజేమా ఇంట్లో అవధూతలీలఅనే శ్రీ స్వామి వారి జీవిత చరిత్ర గ్రంథం నా కంట పడింది. మాఇంట్లో ఉండే ముసలామె ఆ గ్రంథం తెచ్చి పెట్టి ఉంటుందనుకున్నాను. ఆ గ్రంథం చదివి, నా బాధ శ్రీ స్వామి వారికి విన్నవించి కంట తడిపెట్టాను. స్వామీ! నాకీ బాధ నివారిస్తే మీ సమాధిని దర్శించి మూడు నిద్రలుచేసి పూలమాల, పొంగలి సమర్పించుకుంటానని చెప్పుకొన్నాను.



నాటి రాత్రి నాకొక చిత్రమైన స్వప్నమొచ్చింది. గాలిలో గుర్రం మీదపోయే ఒకవృద్ధుడు నన్ను ఎక్కడికిపోతున్నావని అడిగాడు. గొలగమూడికిపోవాలి, మార్గం తెలియదని చెప్పగానే నన్ను ఆ గుర్రం మీద కూర్చోబెట్టుకొని ఒక్క క్షణంలో గొలగ మూడిలో దింపి అదే శ్రీ స్వామి వారి మందిరం పొమ్మని చెప్పి వెళ్ళిపోయాడు. ఆనాటి రాత్రికే నా బ్లీడింగ్ బాధ పూర్తిగా నివారణైంది. తెల్లవారి ఒక అమ్మాయిని తోడు తీసుకొని గొలగమూడికి వచ్చి మూడు నిద్రలు చేసి, పూలమాల, పొంగలి సమర్పించుకున్నాను. అది మొదలు వీలున్నప్పుడల్లా వెళ్ళి శ్రీ స్వామివారిని సేవించి వస్తున్నాను. 'నేను ప్రార్థించిన వెంటనే నా బాధ నివారణ చేసిన ఆ మహనీయునికి నేను ఆజన్మాంతము ఋణపడి యున్నాను.

శ్రీస్వామి వారు తనను ప్రాణ గండం నుంచి రక్షించిన వైనం శ్రీమతి సి.హెచ్. యస్.పి. లక్ష్మి గారు ఇలా వివరిస్తునారు. ఇంతకు ముందు పదిహేను రోజుల నుండి జ్వరంతో మంచములో నుండగా ఆ రోజు గడిచేది కష్టమని ప్రాణాల మీద ఆశ వదిలేసిన క్షణంలో యమకింకరుడు దున్నపోతు వాహనము పైనవచ్చి యమపాశంతన పైకి విసరినప్పుడు శ్రీ స్వామివారు తనకు ప్రాణ భిక్ష పెట్టిన వివరం చూచాము. నిరంతరము శ్రీ స్వామివారు మనలను చూస్తూనే ఉన్నారు అన్నదానికి నిదర్శనం ఇక్కడ వివరిస్తున్నారు.

నేనుచాపమీద గ్రిల్స్ వరండాలో పడుకొని యున్నాను. ప్రక్క గదిలో మా వారుపడుకొని యున్నారు. ఒకటైంలో మెలుకువ వచ్చి కళ్ళు తెరిచాను. నా ప్రక్కనే 9 అంగుళముల దూరంలో పాము ఉన్నట్లు గమనించాను. బాగా గమనించి పామే అని నిర్ధారణ కాగానే కెవ్వున కేక వేసి ప్రక్క గదిలోకి గెంతేసాను. అది నాగు పాము. పడగ విప్పి బుస కొడుతోంది. రూములోకి వస్తుందని తలుపు వేశాము. ఒక అరగంట బుస

కొట్టి ఏటో వెళ్ళి పోయింది. అంతదగ్గరలోనే ఉన్న పామునకునిద్రలో నా కాలుగాని చెయ్యి గాని తగిలినా నా చీర దానిపైన పడినా తప్పక కాటేసి ఉండేది. అలా జరగ లేదు. నేను కేక పెట్టి ప్రక్క రూములోకి గెంతే లోగా పాము తనకు అపాయము శంకించి నన్ను కాటు వేయ్యాలంటే ఎంతో దగ్గరలోనే ఉన్నాను. నాతో గూడా రూములోకి దూరినా నేనే గాకుండా మా వారు గూడా దాని కాటుకు గురిఅయ్యే వాళ్ళమే కదా ! ఈ ప్రాణ గండం నుండి కేవలం శ్రీ స్వామి వారే నన్నురక్షించారు. మనంవారిని ప్రార్థించని సమయంలో గూడా వారు మనలను కంటికి రెప్పవలె కాపాడు తున్న కరుణామయుడు. కృతజ్ఞతాభావంతో నెలకొకసారి తిరుపతి నుండి గొలగమూడికి దర్శనార్థం వస్తున్నాను.

నెల్లూరు కాపురస్థుడు ప్రస్తుతం గొలగమూడిలో కాపురముంటున్న శ్రీ నెలటూరు నరసింహం గారురిటైర్డ్ టీచర్ - నెల్లూరు మున్సిపాలిటీ తన దివ్యానుభవాన్ని ఇలా తెలియజేస్తున్నారు.

1990 జూన్ నెలలో మా రెండవ అమ్మాయి వివాహము చేస్తున్నప్పుడు శ్రీ స్వామి వారునాకు కల్గించిన దివ్యానుభవాలు మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందకరమైనవిషయం.

## (1) పెండ్లికి అవసరమైనడబ్బు :-

నా కుటుంబ పోషణ, జీవించే విధానము, ఎప్పుడూ డబ్బుచేతుల్లో ఉండడం, ఎవ్వరి వద్ద అప్పులేకుండా జీవించడాన్ని బట్టి మిత్రులంతా నా దగ్గర కనీసం నాలుగైదు లక్షలైనా రొక్కం ఉండిఉంటుందని తలంచేవారు. కానీ నాదగ్గర పైసా లేదు. మా రెండవ అమ్మాకి వివాహం వచ్చింది. డబ్బుదొరికే దాన్ని బట్టి జూన్ నెలలోనా, లేక ఆగష్టునెలలోనా పెండ్లి అనేది నిర్ణయించుకోవాలి. నమ్మకంగా నాకువడ్డీకిడబ్బు లిచ్చే మిత్రుడు నాకు



వీలు కాదని తప్పుకున్నాడు. నేనంతటితో ఆగక శ్రీ స్వామి వారి దగ్గర జూన్ నెలలో చేయడం మంచిదా లేక ఆగష్టునెలలో చేయడం మంచిదా అని చీటీలు పెట్టితే జూన్ నెలలోనే చేయమన్నారు. నాకుచాలా బాధ కలిగి శ్రీ స్వామి వారిని నిందించాను. ఆర్థిక పరిస్థితి వలన శ్రీస్వామి వారిపై విశ్వాసమే పోయింది. తిరుగు ప్రయాణంలో నా లూనా బండి నాకు తెలియకుండానే కోర్టులో ప్రవేశించింది. అక్కడున్న నా మిత్రునికి నా ఇబ్బంది చెప్పుకుందామని అతని దగ్గర కూర్చున్నాను. అతను డబ్బిస్తాడని నేను కలలో కూడా ఊహించలేదు. నా విషయం విని అతడు వెంటనే ముప్పై వేలు వడ్డీ కిస్తానని అంగీకరించాడు. ఆనాడేఆ డబ్బు ఇచ్చాడు. ఒకబాధ తొలగిపోయింది. రెండవ బాధ తీర్చడం కూడా శ్రీ స్వామి వారి దయ.

నా పెద్ద కూతురు వివాహం శ్రీస్వామి వారిసన్నిధిలో చేశాను. కానీ వివాహానికి ముందు రోజు కురిసిన వర్షం వల్ల అందరూ నన్ను నిందించారు. ఇక ఇప్పుడు ఎవ్వరూ గొలగమూడిలో పెండ్లి చేసేందుకు అంగీకరించరని తలచాను. అందరి కంటే ముఖ్యం పెండ్లి కుమారుడు, వారి తల్లిదండ్రులు ముహూర్తాలు పెట్టుకొనేందుకు వచ్చారు. పెండ్లికుమారుని తండ్రి ఆనాడే గొలగమూడి దాటి అనికేపల్లిలోని వారి బంధువుల వివాహానికి పోవాలన్నాడు. నేను అయనను తీసుకొని గొలగమూడి వచ్చి శ్రీ స్వామి వారియొక్కగొప్ప మహిమను గూర్చిచెప్పి మా పెద్దమ్మాయి పెండ్లి కూడా ఇక్కడే చేశాము అన్నాను. వెంటనే ఆయన ఇప్పుడు ఈ పెండ్లి కూడా ఇక్కడే చేద్దాం అన్నాడు. వారా మాట మీద నిలబడేట్టు చేయమని శ్రీ స్వామి వారిని ప్రార్థించి అ రోజే వారి సమక్షములోనే మా ఇద్దరి పెండ్లిపత్రికలు అచ్చు వేయించాను. అలా నా కోరిక తీర్చారు.

**ఇది శ్రీ స్వామి వారు అనుగ్రహించిన మూడవ దివ్యానుభవం.**

వివాహం శనివారంజరిగింది. శనివారం శ్రీ స్వామి వారి దర్శనార్థం వేలమంది భక్తులు వస్తారు. ఆనాడు అందరికీ అన్నదానం ఖర్చు నేనే భరించదలచాను. ఒకటీ ముక్కాలు కట్ట బియ్యంవండి రాసి బోశాము. దానికి తగ్గ కూరలు చేశాము. భిక్షాన్నం తెచ్చి అన్నపు రాసి మీద చల్లి వడ్డిన మొదలు పెట్టాము. ఎందరు తిని పోతున్నా అన్నపు రాసి కూరలు చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఈ వింత కన్నులారా గాంచిన నాభార్య వచ్చి ఈ విషయం నాతో చెప్పింది. అన్నపురాసి చూచి నా నోట మాట రానట్లుగా దిగ్భ్రాంతి చెందాను.

నీ తెలివి తేటలు, శక్తి సామర్థ్యాలతో జరగడం లేదు. అంతా నా అనుగ్రహంతో జరుగుతుంది. గుర్తించి నా యెడల విశ్వాసాన్ని సడలకుండా నడుచుకోమనిఅనంత కరుణామయుడైన శ్రీ స్వామి వారు నాకు మరొక సారి బోధించారు.

1998 నవంబర్ నెల 2వ తేది నుండినా కాళ్ళు విపరీతమైన బాధకు గురి అయినాయి. నాకు షుగర్ వ్యాధిఉంది. అది పెచ్చు పెరిగి ఈ పరిస్థితి వచ్చింది. 1999 ఫిబ్రవరి 2వ తేదికి 6 గురు డాక్టర్లను మార్చాను. వాళ్ళు రక రకాల వైద్యాలు, మందులు వాడారు. కొన్నాళ్ళు అసుపత్రిలోనే ఉన్నాను. కాళ్ళకు ప్లాస్టర్లు వేసి ఇసుక మూటలు వ్రేలాడ దీశారు. అయినా ఒక్క గోరంత కూడా నయం కాలేదు. తెల్లవార్లూ నిద్ర ఉండదు. పగలూ నిద్ర లేదు. కాళ్ళు గొడ్డళ్ళతో కొట్టినంత తీవ్ర నొప్పి. తొడలు దగ్గర నుండి పాదాల వరకునొప్పి. మూడు నెలలు భరించి ఇక భరించలేక ఆత్మహత్యే శరణ్యమని తలచాను. చివరగా శ్రీ స్వామి వారిని దర్శించి చనిపోవాలని తలచాను. ఆటోలో నెల్లూరునుండి గొలగమూడికి వస్తూ ఆటో పై కమ్ములు పట్టుకొని వ్రేలాడుతూ వచ్చాను. కాళ్ళ నొప్పుల వలన అలా చేశాను. మధ్యలో ఆటో దిగి కాస్త రెస్ట్ తీసుకొని వస్తున్నాను. శ్రీ స్వామి వారి



దేవాలయంముందు దిగిఆటో వాని మీద ఒక చెయ్యి నా భార్య పైన ఒక చేయి వేసుకొని చిన్నగా లోపలికివచ్చి శ్రీ స్వామి వారికి నా బాధ విన్నవించుకొని ఇదే చివరి దర్శనమని విన్న వించుకున్నానే గాని నా బాధ తీసివేయమని మాత్రం అడుగ లేదు. గొలగమూడిలోని మా ఇంటి కొచ్చి పడుకున్నాను. నా భార్య ఒక వైపు చాప మీద పడుకొని ఉంది. కొంత సేపటికి వంటేలుకు పోవలసి వచ్చి వక్కణ్ణే కర్ర కూడా లేకుండా నడిచి వెళ్ళి మూత్రవిసర్జన చేసి వచ్చాను. మరలా పడుకున్నాక నా పరిస్థితి నాకే చిత్రంగా అనిపించింది. ఒక గంట క్రితం దేవాలయం బయట నుంచి లోపలికి పోవాలంటే ఇద్దరు మనుష్యుల సహాయం అవసరమై ఎంతో కష్టంతో నడిచిన నేను ఇప్పుడు ఎవరి సహాయం లేకుండా మూత్రవిసర్జనకు పోయి రావడమేమిటని నాకే చాలా ఆశ్చర్యం వేసింది. ఇంట్లోనేఅటూ ఇటూ కర్ర లేకుండా తిరగ సాగాను. నా భార్యను లేపి నావిచిత్రమైన అనుభవం కళ్ళారా చూడమని చెప్పాను. అది మొదలు 80% బాధపోయింది. 20% ఉంది. కానీ ఈ 20% తీసివేయమని నేను శ్రీ స్వామి వారిని అడగ కూడదని తీర్మానించు కున్నాను. ఆ కరుణామయుని శక్తి సామర్థ్యములు, దయ నేను వర్ణించగలనా? వారి కృపకు అర్హుడ నయ్యే టట్లుగా నడవడి సరిచేయమని ప్రార్థిస్తున్నాను.

"శ్రీయస్. శరణ్య- లెక్చెరర్-హిస్టరీ, తిరుపతి. శ్రీ స్వామి శ్రీ సాయి గారు ఇద్దరూ కలిసి తన భక్తులనాదు కోవడం గురించి ఇలా తెలుపు తున్నారు.

మా తల్లిగారు శ్రీ వెంకయ్యస్వామి చరిత్ర, నా శ్రీమతిగారు బాబా చరిత్ర పారాయణ చేస్తున్నారు. మావాళ్ళు గర్భిణిగా నెలలతో ఉంది. ఒకనాటి రాత్రి నేను మూత్ర విసర్జనకు లేచాను. నాకొక వికృతాకారంగల భయంకరమైన స్త్రీ మూర్తి కనిపించింది. నేను చాలా భయపడ్డాను.

మామూలుగా మూత్ర విసర్జన ఆపలేని నేను భయంతో నేల మీద పరుపు మీద పడుకున్నాను. మూత్ర విసర్జన ఎలా కట్టుబడిందో తెలియదు. ఆ స్త్రీ మూర్తి ఏదో వస్తువు నాపైకి విసిరింది. ఆ వస్తువు నా మోచేయి క్రింద తగిలింది. ఆ వస్తువు తగిలిన చోట కాలిన మచ్చ తెల్లవారి స్పష్టంగా కనిపిస్తుంది. ఆ స్త్రీ మూర్తి భయంకరంగా అక్కడే పడుకొని యున్న నా భార్య వైపు చూస్తుంది. వెంటనే ప్రక్కనున్న పూజా గదిలో నుండి శ్రీ సాయిబాబా శ్రీ వెంకయ్యస్వామి వారు అక్కడికి వచ్చి ఆమెను బెదిరించారు. సాయిబాబా తన కర్రను శ్రీ వెంకయ్య స్వామి వారి చేతికిచ్చి ఆ స్త్రీ మూర్తిని బయిటకు గెంటమన్నారు. శ్రీ సాయి శ్రీ వెంకయ్య స్వామి ఆ స్త్రీ మూర్తిని బయటకు నెట్టారు. గడియవేసి ఉండే తలుపులు తెరచుకొని ఆమె బయటకు పోతుంటే శ్రీ సాయి శ్రీ స్వామి వారు ఆమెను తరముకున్నట్లు అదే ద్వారము గుండా బయటకు వెళ్ళారు. వారువెళ్ళగానే శబ్దముతో తలుపులు తిరిగి మూసుకున్నాయి. ఈ విషయమంతా అంటే ఆ స్త్రీ మూర్తిని ఇద్దరు స్వాములు బయటకు నెట్టుకుపోవడం హాలులో పడుకొని యున్న మా తమ్ముడు కూడా మెలుకువ వచ్చి చూచారు. తెల్లవారి మా తమ్మునికి మాత్రం జ్వరం వచ్చి పడక పెట్టారు. మా వారు క్షేమంగా ప్రసవించారు. ఆడపిల్ల కల్గింది. ఈ స్వాముల దయలేకుంటే మొదటి సారి గర్భస్రావ్యం అయినట్లు అయ్యేదే.

మానవుడే దేవుడయ్యాడు అని అంటారు. దేవునకు మూడు లక్షణాలు చెప్పారు పెద్దలు.

1) సర్వవ్యాపకుడు - సర్వత్రా వ్యాపించియున్నవాడు, ఇందుగలడందు లేడని సందేహము వలదు అన్నట్లు

2) సర్వజ్ఞుడు - సర్వము తెలిసిన వాడు, చీమ,దోమ దగ్గరనుండి రాయి రప్ప, కొండలు మొ॥ సర్వాన్ని గురించిన భూత, భవిష్యత్తు వర్తమాన కాలములలో ఈ సృష్టిలోని ప్రతి యొక్క దాన్ని గురించిన జ్ఞానము.



### 3) సర్వ సమర్ధుడు :-

ఏమైన చేయగలవాడు, ఈ లక్షణాలన్నీ భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారిలో ఉన్నట్లు భక్తుల అనుభవాలు నిరూపిస్తున్నాయి.

అప్పుడు మేము గొలగమూడిలో ఒకరేకుల యింట్లో కాపుర ముంటున్నాము. శ్రీ స్వామి వారి ఆశ్రమానికి బిల్డింగ్‌లు ఏవీ అప్పటికి కట్టబడలేదు. చలికాలం గనుక అనేక మంది బిడ్డ తల్లులు మా ఇంటి నిండా సందు లేకుండా పడుకొని యున్నారు. నేను నా కొమారుడు గోడ వెంబడి చాపమీద పడుకొని యున్నాము. నా కొడుకు నిద్ర పోయాడంటే లేపడంచాలా కష్టం. అలాంటి వాడు అర్ధరాత్రి వేళ అక్కడ తేలు ఉందని నన్ను నిద్ర లేపాడు. నిజంగానే వాని పక్కన గోడ మీద తేలు ఉంది. అక్కడ తేలుందని నీకెట్లాతెలిసిందిరా అని అడిగితే "ఆ తేలు తన కొండెతో నా కాలు మీద గీరుతుంది" గనుక నాకు మెలుకువ వచ్చి చూచాను అని చెపుతున్నాడు.

శ్రీ స్వామి వారు సర్వ వ్యాపకుడు గనుక ఆ తేలుకుట్టవలసి, వాని ప్రారబ్ధంలో ఉంటే అది వాణ్ణి తాకి గీరిందే కాని విషం శరీరంలోకి ప్రవేశ పెట్టకుండా చేశారు. అంతేగాక ఆ సమయంలో వానికి మెలుకువ ఇచ్చారు. గనుక రక్షించ బడ్డాడు. అట్లా గాకుండా అది గీరినప్పుడు వాడు నిద్రలో దాన్ని కాలుతో కదిలించి ఉంటే అది కసికొద్ది పొడిచి ఉండేది. ఆ బాధలన్నీ లేకుండా రక్షించారు.

అందుకే పూజ్యపాదులు ఆచార్య శ్రీ భరద్వాజ గారంటారు, వారు (మహనీయులు) నిరంతరం మన వైపు చూస్తుంటే మనం ఎక్కడో ఆలోచనలో మునిగి ఉండడం అపచారం గదా అంటారు. గనుక వారి ప్రేమను గుర్తించి నిరంతరం వారినిస్మరించడమే వారు కోరే కానుక. అది సమర్పించి ధన్యులమౌదాం.

శ్రీమతి మందా విశాలాక్ష్మి - 144, లలితా కాలనీ, హైదరాబాద్ 500044. వారు తను అనుభవాలు ఇలా వివరించారు.

2000 సంవత్సరము నవంబర్ మొదటి వారంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గరనున్న గణపతి దేవాయానికి వెళ్ళాను. ఉదయం 11-30 ని॥ల సమయంలో మందిరంలో పెద్ద రద్దీ కూడా లేదు. ఒక చోట చాలా వృద్ధులు ఆకుపచ్చ శాలువాను కప్పుకొని చిన్నటవల్ చుట్టుకొని ఒకచిన్నమూట పక్కన పెట్టుకొని ఒక పలచని వృద్ధుడు ఒక చోట కూర్చుని కనిపించారు. దొన్నెల్లో పులిహోరా ప్రసాదం ఇచ్చారు. అదితినబోతుంటే శ్రీ స్వామివారు అంత దూరంలోకనిపించారు. వెంటనే నాకు శ్రీ స్వామి వారు అనే తలంపు కలిగి ఆ ప్రసాదం వారికి సమర్పించాను. ఆ ప్రసాదం వారు తీసుకుంటూ అమ్మా నీకు గొంతు నొప్పి. నిత్యం పసుపు ముద్ద కొంచెం తినండి పోతుందన్నారు. నేను మా వారిని దక్షిణ అడిగాను. వారు తీసి నాకిచ్చారు. నేను శ్రీ స్వామి వారికి ఇవ్వాలని చూస్తే శ్రీ స్వామి వారు అక్కడ లేరు. అక్కడే కాదు, మందిరమంతా వెతికినా లేరు. నాకు గొంతు నొప్పి ఉండే విషయం నేను మా ఇంట్లో ఎవ్వరికీ చెప్పలేదు. కానీ శ్రీ స్వామి వారు చెప్పినట్లు పసుపు తినగానే నా నొప్పి తగ్గిపోయింది. శ్రీ స్వామి వారిని దర్శించాలని ప్రేరణ కలిగింది. 7-12-200న ఆ కోరిక తీర్చారు. శ్రీ స్వామి వారు నాకు దర్శనమిచ్చేటప్పటికి నేను స్వామి కృప పుస్తకం పారాయణం చేస్తున్నాను.

1985 ప్రాంతంలో ఒక భక్తుడు కోనేటి కట్టమీద తాటాకుతో ఒక గుడిశ వేశాడు. ఆ భక్తుడందులో కూర్చొని ధ్యానం చేసేవాడు. 1986 వ సంవత్సరములో అతడు గొలమూడి వదలి వెళ్ళిపోయాడు. ఇప్పుడా గుడిశ ప్రేమికులకు ఆవాసమైంది. ఈ విషయం ఆనాడు వంట చేసే రమణయ్య చెవిన పడింది. రేపే పాటికి ఆ గుడిశను తగల పెట్టేస్తాను. పీడ విరగడై



పోతుందన్నాడు. ఆనాటి రాత్రి శ్రీ స్వామివారు రమణయ్య స్వప్నంలో కనిపించి "ఇక్కడ ఇరవై ఐదు ఎకరాలు నా సొంతడబ్బుతో కొనేసి ఉండానయ్యా, ఈ స్థలంలోకి ఎవరొచ్చి ఏ పని చేస్తే దానికి తగ్గ ఫలితం అనుభవిస్తారు, నీవా గుడిశ జోలికిపోబాకయ్యా" అని చెప్పారు. గనుక మనమీ సలహాను హృదయ గతం చేసుకొని తగు విధంగా జాగ్రత్తతో నడుచుకుంటే శ్రీ స్వామి వారి కృప పొందుతాము. అజాగ్రత్తతో తప్పులు చేస్తుంటే దానికి తగ్గ ఫలితం అనుభవించడం తథ్యమని శ్రీ స్వామి వారు బోధిస్తున్నారు.

శ్రీ స్వామి వారి విషయంలో చాలా ఆశ్చర్యకరమైన విషయం మొకటుంది. (1) మన కష్ట కాలంలో మనం వారిని ప్రార్థించకపోయినా వారొచ్చి మన కష్టం తీర్చడం మాత్రమే కాకుండా వారే మనలను ఆదుకున్నట్లు స్వప్న దర్శనంతో ఎరుక పరచడం చాలా విచిత్రమైన విషయం. దీని ద్వారా మనకు వారి మీద భక్తి విశ్వాసములు ఎక్కువవడం ఖాయం. (2) కొంతమంది విషయంలో ఇంతకు ముందెప్పుడో వారికి జేసిన స్వల్ప సేవకుగాను వారు ప్రార్థించక పోయినా స్వప్న దర్శనములిచ్చి వారి చేత ప్రార్థన చేయించి వారి కష్టం దీర్చడం మరొక రకము (3) అసలు ఈ జన్మలో వారితో సంబంధమే లేక పోయినా సరే మన ప్రార్థన లేకుండానే సహాయంచేస్తారు. ఇందుకు కారణం అంతకు ముందు జన్మలలో మనంవారి సేవ చేసి ఉంటాము. జపాన్ దేశస్తుడు శ్రీ స్వామి వారి చరిత్రను వాళ్ళ జపాన్ భాషలో ప్రచురించడమేమిటి?

వీటిలో 1వ రకమునకు ఉదాహరణగా శ్రీ లక్కాకుల క్రిష్ణయ్య-కుల్లూరు, నెల్లూరు జిల్లా వారి అనుభవం చూద్దాం. దేవుడు స్వాములు అంటే అంతా హాస్యాస్పదంగా ఉండేతత్వం గలవాడు. అంతా మందులు డాక్టర్ల వల్లే జరిగి పోతుందనుకునే వాడు. కానీ స్కైలాబ్ పడుతుందనే

సందర్భంలో అందరూ శ్రీ స్వామి వారికి తమకున్న డబ్బంతా సమర్పించి పడిపడి సాష్టాంగ దండ ప్రణామాలు పెడుతుంటే నలుగురు చేసినట్లు చేయకుంటే నామోషి అని ఒక ఐదు రూపాయలు అక్కడ వేసి నమస్కరించి వచ్చేశాడు. అటుతర్వాత ఐదు ఆరు సంవత్సరములకు పదవ తరగతి చదివే వారి కొమారుడు కక్కోని స్పృహ లేకుండా పడిపోయాడు. వాళ్ళగ్రామంలో క్రిష్ణయ్య గారు పనిచేసే ఆసుపత్రి, నెల్లూరు ఆసుపత్రి, మద్రాసు అపోలో ఆసుపత్రి అంతాతిప్పినా పది రోజుల వరకు స్పృహ రాలేదు. మెదడు ఆపరేషన్ చేయాలి, యాభై వేల రూపాయలు తెమ్మన్నారు. మొదట శ్రీ స్వామి వారు క్రిష్ణయ్య గారికి స్వప్నదర్శనమిచ్చి పిల్లవాణ్ణి ఇంటికి తీసుకు పొమ్మన్నా క్రిష్ణయ్య శ్రీ స్వామి వారిని గుర్తు పట్టలేదు. మరుసటి రోజు శ్రీ స్వామివారు మరలా స్వప్న దర్శనమిచ్చి స్కైలాబ్ పడే సందర్భంలో ఆయన ఐదురూపాయలు సమర్పించిన దృశ్యం చూపించి పిల్లవాణ్ణి ఇంటికితీసుకు వెళ్ళి వారి గ్రామం పక్క తను తపస్సు చేసిన అంకాళమ్మ బోటు దగ్గరకు అబ్బాయినితీసుకు రమ్మన్నారు. తెల్లవారే సరికి అబ్బాయికి స్పృహ వచ్చింది. వెంటనే ఇంటికి వచ్చి అంకాళమ్మ బోటు దగ్గరకు తీసుకు వెళ్ళి నిద్ర చేయించారు.

ఎప్పుడో నాలుగైదు సంవత్సరాల క్రిందట నాకు భక్తి లేకపోయినా ఐదు రూపాయలు సమర్పించి నమస్కరిస్తే దానికి లెక్క కట్టి నా కష్ట సమయంలో నా ప్రార్థనతో నిమిత్తం లేకుండానే నన్నాదుకున్న మహనీయుడు శ్రీ స్వామి వారు. డబ్బు ఖర్చు తప్పించడమే గాక నా బిడ్డ ఆరోగ్యం ప్రసాదించారు. గనుక మనకు ఏ ఇబ్బంది లేకున్నప్పటికీ నిష్కామంగా శ్రీ స్వామి వారి అగ్ని గుండానికి టెంకాయ సమర్పిస్తే వారి రక్షణ ఎల్లవేళలా మనకు తప్పక ఉంటుందని నా నమ్మకము.

**ఇక రెండవ రకం అనుభవం చూద్దాం. ఎప్పుడో నలభై సంవత్సరాలు** క్రిందట ఏమీ ఆశించకుండా శ్రీ స్వామి వారికి చేసిన చిన్న సేవకు ఈనాడు ప్రాణహాని నుండితన కృపవలననే రక్షించబడ్డట్లు స్వప్నం ద్వారా తెలుపడం. నెల్లూరుజిల్లా చిత్తలూరు అవతల చీరాల వారి కండ్రిగ కట్టారామలక్ష్మమ్మ గారు తనకు పదిహేను సంవత్సరముల వయస్సులో తన తండ్రి గారు శ్రీ స్వామి వారిని అనేక సార్లు తమ గృహమునకు తీసుకు వస్తే వారి అగ్నిహోత్రమునకు కట్టెలు చిదుగు పుల్లలు తెచ్చి ఇచ్చేది. ఆ తర్వాత వివాహమై అత్తగారింటికి వెళ్ళి పోయింది. శ్రీ స్వామి వారి మాటే పట్టించుకోలేదు. అత్తగారింట్లో శ్రీ స్వామివారి పటం ఉంది. కాని అంతశ్రద్ధగా పూజించే వారు కాదు. అలాగే నలభై సంవత్సరాలు గడిచి పోయాయి. తన యాభయ్యో యేట ఎడమ కాలు బొటినవ్రేలుపై చిన్న గుల్ల వలే లేచి కాలంతా విపరీతమైన వాపు, బాధ, నాటు వైద్యాల వల్ల కాక బాధ భరించలేక నెల్లూరు రామచంద్రారెడ్డి గారి వైద్య శాలకు వెళ్ళింది. షుగర్ పూర్తిగా ఉందని మూడు వేల రూపాయలిస్తే బొటిన వేలు తీసేస్తామని కొందరు డాక్టర్లంటే లేదు పాదమే తీసి వేయాలని కొందరు అన్నారు. కానీ డబ్బు లేని కడు పేదవారు గనుక మద్రాసు స్టాన్లీ ధర్మ వైద్య శాలలో చేరింది. వారం రోజులు ఎన్ని మందులు వాడినా కొద్దిగా కూడా నొప్పి తగ్గలేదు. మరురోజు రాయవేలూరు నుండి ఒక షుగర్ వ్యాధి నిపుణురాలైన డాక్టరమ్మ వస్తారు, కాలు ఎంత వరకు తీసి వేయాలనే విషయంలో వారి నలహాను తప్పక పాటించి తీరుతామని నిర్ణయించుకున్నారు.

ఆనాటి రాత్రి శ్రీ స్వామి వారు ఒక ఉత్సవము లో ఊరేగుతున్నట్లు స్వప్నమొచ్చింది. స్వప్నం నుండి మేలుకొని ఇన్నాళ్ళుగా నేను శ్రీస్వామి వారిని మానసికంగా కూడా ప్రార్థించి ఎరుగను. తన అపరాదం మన్నించి తనకు ఆపరేషన్ అవిటితనం తప్పించి క్షేమంగా ఇల్లు చేరిస్తే నలభై రోజులు గొలగమూడిఆశ్రమంలో సేవ చేస్తాను. డబ్బు సమర్పించేశక్తి లేని

సందర్భంలో అందరూ శ్రీ స్వామి వారికి తమకున్న డబ్బంతా సమర్పించి పడిపడి సాష్టాంగ దండ ప్రణామాలు పెడుతుంటే నలుగురు చేసినట్లు చేయకుంటే నామోషి అని ఒక ఐదు రూపాయలు అక్కడ వేసి నమస్కరించి వచ్చేశాడు. అటుతర్వాత ఐదు ఆరు సంవత్సరములకు పదవ తరగతి చదివే వారి కొమారుడు కక్కోని స్పృహ లేకుండా పడిపోయాడు. వాళ్ళగ్రామంలో క్రిష్ణయ్య గారు పనిచేసే ఆసుపత్రి, నెల్లూరు ఆసుపత్రి, మద్రాసు అపోలో ఆసుపత్రి అంతాతిప్పినా పది రోజుల వరకు స్పృహ రాలేదు. మెదడు ఆపరేషన్ చేయాలి, యాభై వేల రూపాయలు తెమ్మన్నారు. మొదట శ్రీ స్వామి వారు క్రిష్ణయ్య గారికి స్వప్నదర్శనమిచ్చి పిల్లవాణ్ణి ఇంటికి తీసుకు పొమ్మన్నా క్రిష్ణయ్య శ్రీ స్వామి వారిని గుర్తు పట్టలేదు. మరుసటి రోజు శ్రీ స్వామివారు మరలా స్వప్న దర్శనమిచ్చి స్కైలాబ్ పడే సందర్భంలో ఆయన ఐదురూపాయలు సమర్పించిన దృశ్యం చూపించి పిల్లవాణ్ణి ఇంటికితీసుకు వెళ్ళి వారి గ్రామం పక్క తను తపస్సు చేసిన అంకాళమ్మ బోటు దగ్గరకు అబ్బాయినితీసుకు రమ్మన్నారు. తెల్లవారే సరికి అబ్బాయికి స్పృహ వచ్చింది. వెంటనే ఇంటికి వచ్చి అంకాళమ్మ బోటు దగ్గరకు తీసుకు వెళ్ళి నిద్ర చేయించారు.

ఎప్పుడో నాలుగైదు సంవత్సరాల క్రిందట నాకు భక్తి లేకపోయినా ఐదు రూపాయలు సమర్పించి నమస్కరిస్తే దానికి లెక్క కట్టి నా కష్ట సమయంలో నా ప్రార్థనతో నిమిత్తం లేకుండానే నన్నాదుకున్న మహనీయుడు శ్రీ స్వామి వారు. డబ్బు ఖర్చు తప్పించడమే గాక నా బిడ్డ ఆరోగ్యం ప్రసాదించారు. గనుక మనకు ఏ ఇబ్బంది లేకున్నప్పటికీ నిష్కామంగా శ్రీ స్వామి వారి అగ్ని గుండానికి టెంకాయ సమర్పిస్తే వారి రక్షణ ఎల్లవేళలా మనకు తప్పక ఉంటుందని నా నమ్మకము.

**ఇక రెండవ రకం అనుభవం చూద్దాం. ఎప్పుడో నలభై సంవత్సరాలు**



క్రిందట ఏమీ ఆశించకుండా శ్రీ స్వామి వారికి చేసిన చిన్న సేవకు ఈనాడు ప్రాణహాని నుండితన కృపవలననే రక్షించబడ్డట్లు స్వప్నం ద్వారా తెలుపడం. నెల్లూరుజిల్లా చిత్తలూరు అవతల చీరాల వారి కండ్రిగ కట్టారామలక్ష్మమ్మ గారు తనకు పదిహేను సంవత్సరముల వయస్సులో తన తండ్రి గారు శ్రీ స్వామి వారిని అనేక సార్లు తమ గృహమునకు తీసుకు వస్తే వారి అగ్నిహోత్రమునకు కట్టెలు చిదుగు పుల్లలు తెచ్చి ఇచ్చేది. ఆ తర్వాత వివాహమై అత్తగారింటికి వెళ్ళి పోయింది. శ్రీ స్వామి వారి మాటే పట్టించుకోలేదు. అత్తగారింట్లో శ్రీ స్వామివారి పటం ఉంది. కాని అంతశ్రద్ధగా పూజించే వారు కాదు. అలాగే నలభై సంవత్సరాలు గడిచి పోయాయి. తన యాభయ్యో యేట ఎడమ కాలు బొటినవ్రేలుపై చిన్న గుల్ల వలే లేచి కాలంతా విపరీతమైన వాపు, బాధ, నాటు వైద్యాల వల్ల కాక బాధ భరించలేక నెల్లూరు రామచంద్రారెడ్డి గారి వైద్య శాలకు వెళ్ళింది. షుగర్ పూర్తిగా ఉందని మూడు వేల రూపాయలిస్తే బొటిన వేలు తీసేస్తామని కొందరు డాక్టర్లంటే లేదు పాదమే తీసి వేయాలని కొందరు అన్నారు. కానీ డబ్బు లేని కడు పేదవారు గనుక మద్రాసు స్టాన్లీ ధర్మ వైద్య శాలలో చేరింది. వారం రోజులు ఎన్ని మందులు వాడినా కొద్దిగా కూడా నొప్పి తగ్గలేదు. మరురోజు రాయవేలూరు నుండి ఒక షుగర్ వ్యాధి నిపుణురాలైన డాక్టరమ్మ వస్తారు, కాలు ఎంత వరకు తీసి వేయాలనే విషయంలో వారి నలహాను తప్పక పాటించి తీరుతామని నిర్ణయించుకున్నారు.

ఆనాటి రాత్రి శ్రీ స్వామి వారు ఒక ఉత్సవము లో ఊరేగుతున్నట్లు స్వప్నమొచ్చింది. స్వప్నం నుండి మేలుకొని ఇన్నాళ్ళుగా నేను శ్రీస్వామి వారిని మానసికంగా కూడా ప్రార్థించి ఎరుగను. తన అపరాదం మన్నించి **తనకు ఆపరేషన్ అవిటితనం తప్పించి క్షేమంగా ఇల్లు చేరిస్తే నలభై రోజులు గొలగమూడిఆశ్రమంలో సేవ చేస్తాను. డబ్బు సమర్పించేశక్తి లేని**

లెక్కలేనన్నీ విషయాలు నేను నోటితో చెప్పడం గాకుండా ప్రత్యక్షంగా నాచే ఆచరింపజేశారు.

## ప్రశ్న - సమాధానములు :-

మేము చాలా కాలంనుండి ధ్యానం చేస్తున్నాము. గాయత్రీ చేస్తున్నాము. గురూపదేశ మంత్రం జపిస్తున్నాము. కానిఏళ్ళ తరబడీ చేసినా మాకు మనస్సు ప్రశాంతత నొందలేదు. ఏమి చేయాలి? శాస్త్రాలలో చెప్పబడ్డ వివరాలన్నీ నిజమేనా?

## సమాధానము :-

పై సాధనాలన్నీ అన్యచింతలు లేకుండా చేస్తున్నామా? మన జీవితానికి కావలసిన అనేక హంగులతో పాటు ఆధ్యాత్మిక సాదన కూడా ఒక హంగుగా తలంచి అన్నింటిని సాధించేందుకు ఎలా కృషి చేస్తున్నామో అలాగే ఈ ఆధ్యాత్మిక సాధనాల విషయంలో కూడా కృషి చేస్తున్నాముగాని కేవలం ఆధ్మాత్మిక వికాసం కొరకు మాత్రమే మన శక్తినంతా వినియోగించడంలేదు. అందుకే షిరిడీ సాయి అంటారు.

శక్తినంతా వినియోగించికృషిచేయనిదే ఆధ్యాత్మిక బాటలో ఫలిత ముండదు అని. భగవద్గీతలో ఈప్రశ్నకు కృష్ణపరమాత్మ అర్జుడికి చెప్పిన సమాధానం చూడండి.

## అర్జునుడు :-

బావా అనన్యాశ్చింతయంతోమా అన్న శ్లోకంలో నిన్ను మాత్రమే స్మరిస్తే అన్యచింతలులేకుండా - ఆ జీవుల భుక్తిని ముక్తిని చూచే బాధ్యత నాది అని నీవుచెప్పియున్నావు. కాని కోటానుకోట్లజీవులలో ఒక్కరైనా నిన్నా



విధంగా స్మరించలేకున్నారేమిటి ? ఒకవేళ స్మరించినా నిన్ను మెప్పించేంతగా అన్యచింతలు మాని స్మరించలేకున్నారేమిటి ? కారణం కృష్ణ పరమాత్మ చెపుతారు.

ఏతాంత్వంత గతం పాపం జననాం పుణ్య కర్మణాం తే ద్వంద్వ మోహ నిర్ముక్తా : భజంతే మాంద్రుఢవ్రతా :!

గతంలో చేసినపాపము కంటే పుణ్యం ఎక్కువైన క్షణంలో ధృఢవ్రతులై, నియమ పాలన కాదు, కఠోర నియమ పాలనతోఅన్య చింతలు లేకుండా నన్ను భుజించగలుగుతారు అని చెపుతారు.

అంటేగతంలోని మన పాప కర్మల ఫలం ఎక్కువ, పుణ్యం తక్కు గనుక ఇప్పుడు ధృఢవ్రతులమై కఠోర నియ పాలన చేయాలని అనిపించదు. చేయాలని అనిపించినా ఆచరణ దోషభూయిష్టంగా ఉంటుంది. ఈ విషయం తెలిశాకనైనా ఒకవైపు పుణ్య కర్మలు చేస్తూ మరొకవైపు కర్మక్షాళన కొరకుచన్నీటి స్నానాలు, వంటి పూట భోజనాలు ప్రదక్షిణలుచేస్తుంటే మన చెడు కర్మ యొక్కబరువు తగ్గుతుంది.

## పుణ్య కర్మలని ఏవి చెప్పబడ్డాయి :-

ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమే. ఏ జీవికి అపకారం చేసినా పాపమే అంటారు శ్రీ వేమనగారు. "అన్నీ జీవులలోను వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో" అన్నారు శ్రీ స్వామివారు. ఉపకారం చేయడమంటే ఆకలిలేని వారికి పిలిచి బ్రతిమిలాడి భోజనం పెట్టడం కాదు, తన వారైన వారికి ప్రసాదం పొట్లాలు అందించడమూ కాదు. ఆకలై కొంగు పట్టిన వారికి పెట్టాలి. అంటే ఆ వ్యక్తి ఆకలైన వాడుగా ఉండాలి. కొంగుపట్టాలి అంటే అన్నానికి అర్ధించాలి. ఆకలై అర్ధించిన వానికి ధనికుడు పేద అనే విచక్షణ లేకుండా అన్నం పెట్టడం. అందులో అవసరమైతే మన నోటి దగ్గర కొచ్చిన

ఆహారమైనా భర్తృహరిలాగా త్యాగం చేయాలి. విశ్వరూపుడైనా పరమాత్మే ఆ జీవి రూపంలో వచ్చాడనే ఎరుక గలిగి సమర్పించాలి. యాచించే వాని అవసరం గుర్తించాలి గాని ఆ వ్యక్తి మన వాడా పరాయి వాడా అని చూడడం తగదు. నేడు మందిరాల్లో జరిగే అన్నదానాలలో భిక్షగాళ్ళకు ప్రత్యేక పంక్తులు ఉండడం చాలా గొప్ప పొరపాటు గదా!

## ధృడవ్రతులై సేవించాలి అంటాడు:-

ప్రాణాంతకమైనా నియమం తప్ప కూడదంటారు. అవసరమొస్తే నియమం తప్పడం ప్రస్తుతం మన సంస్కారము. ఈ సంస్కారము నుండి ఎంత ప్రాణాంతకమైనా నియమం తప్పని కొత్త సంస్కారం అలవాటు చేసుకోవాలి. సంస్కారాల మార్పే సాధన అన్నారు కదా!

యాంత్రికము లాంఛన ప్రాయము అయిన పూజ జపము పారాయణ వల్లనే మనకు ఫలితము శూన్యమౌతుందని పూజ్య గురుదేవులు శ్రీ భరద్వాజ మాష్టారు గారు చెపుతారు. పూజ యాంత్రికము, లాంఛన ప్రాయము కాకుండా సజీవంగా సాగడమెలాగా? నాకు తెలిసిన ఒక పద్ధతి ఏమంటే ప్రతి నామం యొక్క అర్థం తెలుసుకొని ఆ అర్థాన్ని స్ఫురింపజేసే లీలలెన్నయినా మననం చేసుకొని పులకాంకితుల మవడం. మరొకరికి మరొక పద్ధతి అనుకూలంగా ఉండవచ్చు. ఇలా చేసినప్పుడు అన్ని నామాలు నియమిత కాలంలో చెప్పలేకపోతాము. అలా చెప్పలేక పోతే ఏ దోషమూ లేదని నా భావము. యాంత్రికమైన పూజ కంటే సజీవమైన పూజ కొన్ని నామాలతో చేసినా తప్పులేదని నేను అలాగే చేస్తాను. అంత పట్టుదలుంటే మిగిలిన నామాలన్నీ చివరిలో త్వర త్వరగా చెప్పి ముగించడమే. ప్రతి ఒక్కరూ పుణ్య కర్మలు చేస్తూనే మరొక వైపు పాప కర్మలు చేస్తుంటాము. ఇతరులను విమర్శించడమే గొప్ప పాప కర్మ. లోకవ్యవహారాలు మాట్లాడడమే పాపం. అవి మానితే మన పుణ్యం పెరుగుతుంది.



**బోధయజ్ఞాయనమః :-**

శ్రీ స్వామి వారి నామావళిలో బోధయజ్ఞాయనమః అనేది ఒక నామం. వారు నిరంతరమూ తన్నాశ్రయించిన వారికి బోధిస్తూనే ఉంటారట. ఎలా బోధిస్తారు? ఆత్మబోధే ముఖ్య మార్గము. వినగలగడమూ లేదా అన్నది సాధకుని వంతు. ఒక వ్యక్తి ఒక రోజు మందిరంలో తన డ్యూటీ చేయడంలో నిర్లక్ష్యము చేశాడు. నేను చెప్పినా గాని వెంటనే తన వైఖరి మారలేదు. అతని నిర్లక్ష్యానికి నా మనసులో అతని యెడల చులకన భావం ఏర్పడింది. అంతటితో ఆగక నా భావాన్ని మరొక వ్యక్తికి చెప్పాను. అది సాధనాపరంగా గొప్ప తప్పు. ఎవరిని గురించి గాని [illegible] భావాలు మనసులో ఏర్పరచు కోకూడదు.

అంతయును అతని దివ్యకళామయమంచు
విష్ణునందుల్లము చేర్చి తారదవినమంతుట మేలు – అన్నట్లు ఉండాలి.

ఈ తప్పుకు జీవితంలో మరువ రాని విధంగా శిక్ష విధించారు. ఎవ్వరూ నమ్మలేరు. గడియారం రాత్రి 1గం॥ 50 నిలకు అలారం కొట్టాలి. అలారం పెట్టి నేను నా కుమారుడు ఇద్దరమూ చూచి పడుకున్నాము. ఎవ్వరూ నొక్కకుండానే అలారం క్రిందకి నొక్కి ఉంది. 3 గం॥ రాత్రి మందిరం నుండి మనిషి వచ్చాడు. ఏమిస్వామీ ఈ శిక్ష అంటే నిన్నటి నీతప్పుకు ఇది మరువరాని శిక్ష అని ఆత్మలో బోధించారు. అలారం బటన్ ఎవ్వరూ తాకకుండానే క్రిందకుపోయింది. సర్వ సమర్థుడని నిరూపించు కున్నారు.

**బోధయజ్ఞానయమ :**

మాతాజీ శ్రీ తులసమ్మ గారు జీవించి మన మధ్య ఉన్న రోజులవి. శ్రీ కొమరగిరి రమణ్య గారను శ్రీ స్వామి సేవకునకు మతి స్థిమితం

తప్పింది.  అందుకు కారణం మాతాజీ శ్రీ తులసమ్మ గారు, తిరుమల శెట్టి వెంకయ్యతో ఇలా చెప్పింది.  " ఆ ముండాకొడుకు గుండంలో వేసిన కొబ్బరి చిప్ప పొంగలి తిన్నాడయ్యా అందువల్ల అలా అయ్యాడు గుండమంటే మీకు లెక్కలేదు, జాగ్రత్తయ్యా" అని హెచ్చరించింది.

మరొకప్పుడు - తన బిడ్డ తప్పిపోయి మూడు రోజులుగా రాలేదు. ఆ తల్లి తాను చేసే పారాయణలు, తాను నివేదించే నైవేద్యాలు ఏమయినట్లు స్వామీ? అని కంట తడి పెట్టింది. వెంటనే ఆమెకు బాహ్య స్పృహ పోయింది.  అగ్ని గుండంలో అఖండ దీపం వెలుగుతున్నట్లు దర్శనమైంది. ఒక గంటలో ఆమె కుమారుడు తిరిగి ఇల్లు చేరాడు. నీ నైవేద్యాలన్నీ అగ్ని రూపంలో భోం చేస్తున్నాను. నీ పారాయణలన్నీ అఖండ దీపరూపంలో ఆలకిస్తున్నానని శ్రీ స్వామి ఆమెకు సమాధానమిచ్చారన్నమాట.

ఒక సేవకుడు అగ్నిగుండంలో పడ్డ పది రూపాయల నోటు తీసుకొని దాచిపెట్టుకున్నాడు. తెల్లవారి అతనికి నలభై ఏడు రూపాయలు పోయాయి. నిన్న నేను గుండంలోని పది రూపాయలు తీసుకున్నందుకు ఇది శిక్ష అని గుర్తించాడు.  నేడు ఈ అగ్నిగుండాన్ని మనమెంత జాగ్రత్తగా, శ్రద్ధా భక్తులతో, నియమ నిష్టలతో సేవించాలో గుర్తించి నడుచుకోవాలో తెలుసుకొందుముగాక!

మా తల్లి గారి పేరు శేషమ్మ. ఈమె చాలా ఎక్కువ బీదరికంలో కూడా నిత్యం దేవునికి ధూపదీప నైవేద్యాలర్పించి కర్పూర హారతులిచ్చి భోంచేసే అలవాటుగల మహాసాధ్వి.  ఈమెకు బొత్తిగా చదువురాదు. ఒకప్పుడు ఈమె నాలుగు బంగారు గాజులు వేసుకొని ఎనిమిది సవర్ల బంగారు గొలుసు మెడలో ధరించి తన తమ్ముని ఇంట్లో ఆరు బయట పడుకొని ఉంది.  ఆ సమయంలో కొందరు దొంగలు దొమ్మిగా వచ్చి షోడా సీసాలు పగుల గొట్టి టపాసులు కాల్చి అర్ధరాత్రి సమయంలో గ్రామస్తులెవ్వరినీ రానీయకుండా పెద్దగా అరుస్తూ ఇతనికి మాకు తగాదా



ఉంది. మీరు ముందుకొస్తే ప్రాణాలు దక్కవు అని అరుస్తూ మామగారిని అక్కగారిని బాగా కొట్టి తాళాలు తీసుకొని ఇల్లంతా దోపిడి చేస్తున్నారు. ఈ సమయంలో భయ భ్రాంతురాలైన మా తల్లి గారు దండ తీసి తన బొడ్లో దోపి, గాజులు తీయబోతే అవి రాలేదు.  ఇక్కడుంటే ప్రమాదమని దొంగలు ఇంటిలో ఉన్నారు గనుక మనం ఇక్కడ నుండి వెళ్ళిపోతే మంచిదని కదిలింది.  కాని ప్రహారీ గోడ ప్రక్కనే కావలి ఉన్న దొంగ ఆమెను కర్రతో తలపై ఒక్కవేటు వేసి ఈమె చేతులు, నడుము తడిమి చూచాడు. బంగారు వస్తువులేమైనా ఉన్నాయని చూచాడు. వానికి ఈమె చేతికున్న గాజులుగాని బొడ్లో ఉన్న ఎనిమిది సవర్ల బంగారు దండగాని తగలలేదు. ఆమెను వదిలేశాడు.  ఆమె అదే గ్రామంలో ఉన్న మరొక అన్నగారింటికి వెళ్ళింది.  ఆ దొంగ ఈమె చేతులు, నడుము తడిమి చూచేటప్పుడు అతనికి ఈమె గాజులు, దండ తగలలేదు.  కేవలం వట్టి చేతులు గానే అనిపించింది.  అది ఈ ధర్మమూర్తియైన శ్రీ స్వామి వారి దివ్యలీల అందుకే ఆ బంగారం అమ్మి సాయి మాష్టర్ నిలయం అనే గొలగమూడిలోని భక్తులవసతి గృహ నిర్మాణంలో వినియోగించాము. అందుకే శ్రీ స్వామి వారిని సర్వ సమర్ధుడని పిలుచుకుంటారు భక్తులు.

"వాళ్ళుండేదాన్ని బట్టయ్యా మనముండేది" అన్న శ్రీ స్వామి వారి మాట అక్షరాల నిజం అని నిరూపిస్తున్నారు.  ఈ పరమ సత్యాన్ని నిరూపించేదే ఈ క్రింది సన్నివేశము. ప్రస్తుతము వెంకటగిరి పినాకినీ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న దిలీప్‌కుమార్ గారు ఇలా వ్రాస్తున్నారు.  నాకు వీలున్నప్పుడంతా గొలగమూడి వచ్చి శ్రీ వెంకయ్య స్వామి వారిని సేవించుకొనేవాణ్ణి.  ఒక రోజు నా సహ ఉద్యోగి కొన్ని కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొనే పరిస్థితికి వచ్చి నాతో చెప్పుకున్నాడు. "నీవు ఎట్లా చెపితే అట్లా చేస్తాను.  నా మానసిక పరిస్థితి నాకు అర్థం కావడం లేదు" అని మొత్తుకున్నాడు.  అదే సమయంలో నేను కుటుంబ

సమేతంగా గొలగమూడి శ్రీ స్వామి వారి దర్శనార్థం బయలు దేరుతున్నాను. నా మిత్రుని కూడా నాతోపాటు గొలగమూడి తీసుకు వచ్చాను. ఇక్కడ తల నీలాలు సమర్పించి నూట ఎనిమిది ప్రదక్షిణలు చేసి తీర్థప్రసాదములు తీసుకొని వెళ్ళాడు. ఆ తర్వాత తిరుపతిలో డాక్టరుకు చూపించారు. గొలగమూడి నుండి వెళ్ళగానే అతనిలో వివరించలేని మార్పు వచ్చింది. ఈ రోజు తన ఉద్యోగం చేసుకుంటూ బ్రతుకుపై ఎంతో సంతోషంగా ఉన్నాడు. ఆత్మహత్యకు పూనుకున్న వ్యక్తి, కేవలం శ్రీ స్వామి వారి దర్శనము ప్రదక్షిణలతో మామూలు వ్యక్తి కావడం ఎంత గొప్ప చిత్రమో చూడండి. ఆ మహనీయునికి కృతజ్ఞతలు ఎలా తెలుపవలెనో తెలియడం లేదు.

జ్ఞానదాత:-

"మీరు నన్ను వదిలినా నేను మిమ్ములను వదలనయ్యా!, వాళ్ళుండే దాన్ని బట్టి గదయ్యా మనముండేది" ఈ రెండు అభయాలూ ఈ ధర్మమూర్తితో పరిచయమున్న ప్రతి వారికీ అనుభవమే.

మనం అజ్ఞానాంధకారంలో మునిగి సాధన చేసి మన మాలిన్యం పోగొట్టుకోలేక పోయినప్పటికీ ఆ ధర్మ ప్రభువును హృదయ పూర్వకంగా ప్రేమించి సేవించినట్లయిన ఆ మహనీయుడే మనలను సంస్కరించి మనకు తెలియకుండానే మనం మన దుష్ట సంస్కారాల నుండి బయటపడేటట్లు చేస్తారు.

శ్రీ స్వామి వారి సేవలో ఉన్న నరసమ్మకు ఇంటికి వెళ్ళి అందరినీ చూచి రావాలని కోరిక కలిగినది. అలా పోసాగితే మనం మమకార బంధంలో తగుల్కుంటామని శ్రీ స్వామి వారికి తెలుసు. ఒక నెల రోజుల పాటు ప్రతి నిత్యం ఇంటికి పోయి రావాలని శ్రీ స్వామి వారిని అడిగినప్పుడంతా వారంగీకరించక ఆమె తనను వదిలి పెట్టి ఇంటికి వెళ్ళేందుకు అనుమతి ఇవ్వలేదు. ఒక నెల తర్వాత ఆమె గుండంనకు సాంబ్రాణి నవధాన్యములు సమర్పించేందుకు రాగానే శ్రీ స్వామివారు అన్నారు. "నర్సమ్మ చచ్చి పోయిందను కున్నానే". అందరూ ఆ మాట విని నవ్వుకున్నారు. కొందరు సేవలకులు ఆమె త్వరలోనే స్వర్గస్తురాలు కానున్నదని భాష్యం చెప్పారు. కానిచిత్రంగా తెల్లవారి నుండి ఆమెకు ఇంటికి పోవాలనే తలంపే రాలేదు. గత పద్దెనిమిది సంవత్సరాల నుండి శ్రీ స్వామి వారి సేవలోనే ఒక్క రోజు ఏమారకుండా ఉంది. ఇంతటి గొప్ప సహాయం శ్రీ స్వామి వారి నుండి ఎలా పొందింది? అది ఆమె శ్రీ స్వామి వారిని హృదయ పూర్వకంగా సేవించినందువలననే సాధ్యమయ్యింది.

ఈమె సేవకు నేను చూచిన రెండు ఉదాహరణలు - కుండ పోత వర్షము, చిమ్మ చీకటిలో రెండు కిలో మీటర్లు నడిచి, గుడ్డలు తడిచిపోయి, చలికి వణికి పోతూ శ్రీ స్వామి వారి సేవకులకు పదిమందికి సరిపోయే అన్నం కూరలు నెత్తిన పెట్టి మోసుకొచ్చింది.

మరొక రోజు ఐదు కిలోల సజ్జలు విసిరి కుడుములు చేసి అందులోకి మిరప్పొడి తెచ్చి శ్రీ స్వామి సన్నిధిలో అందరికీ తృప్తిగా పెట్టింది. ఐదు కిలోల సజ్జలు తిరగలిలో విసరడం ఎంత కష్టమో వాటిని కుడుములు చేసేందుకు ఎన్ని కట్టెలు కావాలో యోచించండి. అది శ్రీ స్వామి అన్ని జీవులలో ఉన్నాడు అన్న ఆమె విశ్వాసానికి నిదర్శనం. నిత్యమూ ఆమె తులసమ్మ వలె చీమలకు నూకలు అగ్నిహోత్రమునకు నవధాన్యములు శ్రద్ధా భక్తులతో సమకూరుస్తుంది. విశ్వాసము గలవారు శ్రీ స్వామి వారి నుండి పొందలేనిదే లేదు.

"చచ్చి బూడిదైనా రమ్మంటే వచ్చేదే గదయ్యా"

"వాళ్ళుండే దాన్ని బట్టి గదయ్యా మనముండేది"

**జై గురుదేవ్**

**శ్రీ స్వామివారి కృపను పొందిన భక్తుల అడ్రసులు ఇవ్వబడ్డాయి. శ్రద్ధగలవారు విచారించి తెలుసు కొనవచ్చును. ఇవన్నీ గాలి కబుర్లని చెప్పి విశ్వాసము గల వారికి కూడా అనుమానపు బీజాలు నాటడం త్రాగే నీటిలో విషం కల్పడం లాంటిదే.**